9న అవార్డుల ప్రదానం

జగిత్యాల టౌన్, నవంబర్ 3: తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్, జగిత్యాల యునైటెడ్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 10 జిల్లాల్లో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 50 మంది ప్రముఖులకు ఈ నెల 9న జిల్లా కేంద్రంలోని ఏఆర్ గార్డెన్స్‌లో తెలంగాణ ప్రతిభా స్ఫూర్తి పురస్కారంతో సత్కరించనున్నట్లు యునైటెడ్ సొసైటీ చీఫ్ ఆర్గనైజర్ మహమూద్ అలీ అఫ్సర్, ఖాన్‌జియా చీఫ్ అడ్వైజర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబైదుల్లా కొత్వాల్, తెలంగాణ ఉర్దూ అకాడ చైర్మన్ తాహెర్‌బిన్ హమ్దాన్, మైనార్టీ కమిషన్ సభ్యుడు తారీఖ్ అన్సారీ, ఎమ్మెల్సీలు జీవన్‌రెడ్డి, అమీర్ అలీఖాన్, ఎల్‌రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

ఇంటింటి సర్వేకు సహకరించాలి

జగిత్యాల, నవంబర్ 3: ప్రభుత్వం ఈ నెల 6 నుంచి చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు రాజకీయాలకతీతంగా అన్ని పార్టీలు, బీసీ, కుల సంఘాలు సహకరించాలని టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ కోరారు. జిల్లా కేంద్రంలోని టీబీసీ జేఏసీ కార్యాలయంలో ఆదివారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో విద్యార్థుల డైట్, కాస్మొటిక్ చార్జీల పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం హరి అశోక్‌కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొండ లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగం భాస్కర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వెల్ముల ప్రకాశ్ రావు, జిల్లా కార్యదర్శి ములస్తం శివప్రసాద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు పుప్పాల నర్సింగ రావు, జగిత్యాల పట్టణ మహిళా అధ్యక్షురాలు సింగం పద్మ, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

జగిత్యాల రూరల్, నవంబర్ 3: జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో శక్తి గణపతి సర్కిల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా డాక్టర్ నరేశ్, గౌరవ సలహాదారులుగా గాజోజు శివకుమార్, చందు, బండ స్వామి, రంగు రాజయ్య, అధ్యక్షుడిగా శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శీలం ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా ఉప్పలంచ శ్రీనివాస్, తిరుపతి గౌడ్, పొన్నం నరేందర్, సహాయ కార్యదర్శులుగా కడమండ రాజ్ కుమార్, రాచర్ల ప్రవీణ్, ప్రవీణ్ రెడ్డి, కోశాధికారిగా సింహరాజు సూర్యనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా తుమ్మనపల్లి భాస్కర్, దువ్వాసి ప్రభాకర్, ప్రచార కార్చదర్శిగా గడ్డల హరికృష్ణ, సాంస్కృతిక కార్యదర్శులుగా బొరగల్లు సాయి, గాజోజు విజయ్ కుమార్, పలువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

మెట్‌పల్లి, నవంబర్ 3: ఇసుక అక్రమంగా తరలిస్తున్న లారీని ఆదివారం మెట్‌పల్లి పోలీసులు పట్టుకున్నారు. సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... స్థానిక బస్ డిపో సమీపంలో శనివారం అర్ధరాత్రి పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా, కథలాపూర్ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టుబడింది. ఇసుకను నిజామాబాద్‌కు తరలించి అధిక ధరకు అమ్ముతున్నట్లు డ్రైవర్ విచారణలో అంగీకరించినట్లు తెలిపారు. లారీని రెవెన్యూ అధికారులకు అప్పగించి, డ్రైవర్, ఓనర్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరం

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 3: మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో పొలాస వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరం కొనసాగుతున్నది. ఆదివారం గ్రామంలో ప్లాస్టిక్ నిషేధంపై వలంటీర్లు అవగాహన ర్యాలీ తీశారు. అనంతరం ఆర్థిక సర్వేలో భాగంగా రైతుల ఇండ్లకు వెళ్లి వారి వార్షికాదాయం, పెట్టుబడులు, సమస్యలు తెలుసుకున్నారు. రైతు పూడూరి రామిరెడ్డి, ఎన్ఎస్ఎస్ సీనియర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ మురళీ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఎల్లాగౌడ్, డాక్టర్ మహేశ్, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ రత్నాకర్, డాక్టర్ ప్రజ్ఞ పాల్గొన్నారు.

ఘనంగా యమద్వితీయ పూజలు

యమధర్మరాజుకు అభిషేకం చేస్తున్న అర్చకుడు

ధర్మపురి, నవంబర్ 3: ధర్మపురిలోని యమధర్మరాజు స్వామి ఆలయంలో ఆదివారం యమద్వితీయ సందర్భంగా యమధర్మరాజుకు వేద పండితులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాల్లో దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, వేదపండితుడు బొజ్జ రమేశ్‌శర్మ, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు తదితరులున్నారు..

రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు

పెగడపల్లి, నవంబర్ 3: మండలంలోని వరదలతో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వం ఎస్‌డీఆర్ఎఫ్ నిధులు మంజూరు చేసినట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మద్దులపల్లి నుంచి పాండురంగని గుట్ట వరకు రోడ్డు మరమ్మతులకు రూ.72 వేలు, పెగడపల్లి నుంచి మద్దులపల్లి వరకు రూ.1.68 లక్షలు, శాలపల్లి నుంచి అడుపపల్లి వరకు రూ.1.06 లక్షలు, లింగాపూర్ నుంచి వెంగళాయిపేట వరకు రూ.3.6 లక్షలు, దోమలకుంట నుంచి ఎస్సారెస్పీ కాలువ వరకు రూ. లక్ష, ఏడుమోటలపల్లి నుంచి లంబాడీతండా వరకు రూ.1.32 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. అలాగే, దేవికొండ నుంచి రాములపల్లి వరకు రూ.1.44 లక్షలు, ఆరవల్లి నుంచి బతికపల్లి వరకు రూ.1.50 లక్షలు, ఐతుపల్లి నుంచి దోమలకుంట వరకు రూ.1.80 లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఈ నిధులతో వెంటనే రోడ్ల మరమ్మతులు చేపట్టనున్నట్లు వివరించారు.

పేద యువతి వివాహానికి ఆర్థిక చేయూత

మేడిపల్లి, నవంబర్ 3: భీమారం మండలం ఒడ్డాడు గ్రామానికి చెందిన మారుపాక హనుమక్క-నర్సయ్య దంపతుల కూతురు నవ్య వివాహం ఈ నెల 7న నిశ్చయించారు. కాగా, రాగోజిపేట మాజీ సర్పంచ్ బాలసాని లహరిక-మారుతిగౌడ్ దంపతులు రూ. 5016 అందజేశారు.నాయకులు రాజేందర్, నరేశ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల: వేదికపై గురువులతో పూర్వ విద్యార్థులు

కోరుట్ల: వేదికపై పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు

జగిత్యాల, నవంబర్ 3: జగిత్యాల పట్టణంలోని వీకేబీ గార్డెన్‌లో ఆదివారం శారద విద్యానిలయం ఉన్నత పాఠశాల 1993-94 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముప్పై సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆటాపాటలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు. అనంతరం తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఇరవై మంది ఉపాధ్యాయులను శాలువాలు, మెమోంటోలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గడ్డల కిరణ్, సిరిపురం శ్రీనివాస్, పెండెం మహేందర్, లవంగ రాజేందర్, మొగులోజి ప్రవీణ్, రాచర్ల భూషణ్, చంద శ్రీనివాస్, రాగిల్ల వెంకటేశ్, తిరుపతి, అజిత్, కడకుంట్ల జగదీశ్వర్, కరబూజ రవీందర్, దొంతుల ప్రవీణ్, ప్రవీణ్, శంకర్, ముల్క శైలజ, మాధవి, శిరీష, శశికళ, సుచిత్ర, రోజ తదితరులు పాల్గొన్నారు.

రాయికల్, నవంబర్ 3: పట్టణంలోని ప్రగతి హైస్కూల్ 2002-03 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాలే శేఖర్, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు సన్మానించారు.

కోరుట్ల, నవంబర్ 3: పట్టణ శివారులోని శివసాయి గార్డెన్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2000-03 డిగ్రీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. 21 ఏళ్ల తర్వాత ఒకచోట కలిసిన మిత్రులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులకు ఆత్మీయ సత్కారం చేశారు. ఇక్కడ అధ్యాపకుడు వెంకన్న, సందీప్, పూర్వ విద్యార్థులు లక్ష్మీనారాయణ, హన్మాండ్లు, బూర్ల నరేశ్, గంగాధర్, రాము, తిరుపతిరెడ్డి, గీత, తదితరులున్నారు.

సారంగాపూర్, నవంబర్ 3: బీర్‌పూర్ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో 2005-06 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులంతా ఒక చోట కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

సారంగాపూర్: బీర్‌పూర్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో..

రాయికల్: పట్టణంలో వేదికపై పూర్వ విద్యార్థులు

సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

మాట్లాడుతున్న విప్ లక్ష్మణ్ కుమార్, పక్కన విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, తదితరులు

జగిత్యాల, నవంబర్ 3: రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, సద్వినియోగం చేసుకునేలా చూడాలని విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్‌వీఎల్‌ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశానికి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విప్ లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ, ఈనెల 6వ తేదీ నుంచి కుటుంబ సర్వే ప్రారంభమవుతుందని, అధికారులు ఇంటింటికీ వెళ్లి కుటుంబ వివరాలు సేకరిస్తారని తెలిపారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తల్లో ఆత్మస్థైర్యం నింపేలా పార్టీ పెద్దలు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలోని వసతి గృహాలు, గురుకులాల్లో విద్యార్థులకు కాస్మొటిక్, మెస్ చార్జీలు పెంచిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగిత్యాలలో ఫ్లెక్సీ వార్

జగిత్యాల కాంగ్రెస్‌లో ఫ్లెక్సీ వార్ కొనసాగుతున్నది. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్నది. కొద్ది రోజులుగా నియోజకవర్గ కేంద్రంలో ఇరువర్గాలకు చెందిన కార్యకర్తలకు సంబంధించిన ఫ్లెక్సీలు చింపుకొని, పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిన ఘటనలు ఉన్నాయి. కాగా, ఆదివారం మరో ఘటన చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలోని ఎస్‌వీఎల్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించగా, విప్‌లు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, తదితరులు హాజరయ్యారు. కాగా, ఇందులో ప్రభుత్వానికి సంబంధించిన పెద్దల ఫొటోలతోపాటు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఫొటో ముద్రించారు. సమావేశానికి వచ్చిన జీవన్‌రెడ్డి వర్గం కార్యకర్తలు ఫ్లెక్సీలో ఎమ్మెల్యే ఫొటోను ముద్రించిన స్థలంలో రంగులు వేసి కనిపించకుండా చేశారు. అనంతరం ఆ స్థానంలో చింపేశారు. దీంతో ఎమ్మెల్యే వర్గానికి చెందిన కార్యకర్తలు జీవన్‌రెడ్డి వర్గంపై ఫైర్ అయ్యారు. ఈ విషయమై విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సూచనల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నడుచుకుంటుందని, వారి సూచనల మేరకు ఫ్లెక్సీ తయారు చేశామన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సూచనలు, సలహాలు తీసుకొని ముందుకు వెళ్తామని తెలిపారు.

కామన్ స్కూల్ విద్యా విధానం అమలు చేయాలి

జగిత్యాల, నవంబర్ 3: తెలంగాణలో కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక డీసీఈబీ కార్యాలయంలో టీపీటీఎఫ్ 3వ జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని సంఘం జిల్లా అధ్యక్షుడు బోగ రమేశ్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అశోక్ కుమార్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కొక్కుల రామచంద్రం, ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల గోవర్ధన్, ఉపాధ్యక్షులుగా సత్యప్రకాశ్, సత్యం, గండి రాజయ్య, ఎలిగేటి సంజీవరాణి, కూరగాయల చంద్రశేఖర్, చింత మోహన్‌ప్రసాద్, రాచమల్ల మహేశ్, పాక కుమారస్వామి, జిల్లా కార్యదర్శులుగా రాజనర్సయ్య, వేముల సుధాకర్, పొన్నం శ్రీనివాస్, పిన్నంశెట్టి శివరంజని, గుడిసె రమేశ్, కాచర్ల నాగరాజు, ఎక్కలదేవి రవి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా సత్యస్వామి, సభ్యులుగా ఆర్మూర్ భీమరాజు, రాజమల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులుగా లావుడ్య రాజయ్య, ఎండీ ఫక్రొద్దీన్, ఎల్ మంజుల, రాష్ట్ర కౌన్సిలర్లుగా కొలుగూరి కిషన్‌రావు, బోగ రమేశ్, గొడుగు రఘుపతి యాదవ్, కల్పన ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా గుంటి ఎల్లయ్య, పరిశీలకుడిగా లక్ష్మయ్య యాదవ్ వ్యవహరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సూద రాజేందర్, నాగేంద్రం, రవీందర్, వనిత, మంజుల, సునీత, సంజీవరాణి, శివరంజని, పప్పీరాణి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలను అప్‌గ్రేడ్ చేస్తాం

కొత్తపల్లి, నవంబర్ 3: కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలను వచ్చే సంవత్సరం నాటికి ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తానని, పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఎక్కడికి వెళ్లకుండా ఇక్కడే ఉండి క్రీడల్లో రాణించి దేశానికి పతకాలు అందించే క్రీడాకారులుగా తయారు కావాలని శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి సూచించారు. కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలను ఆదివారం రాత్రి ఆయన ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల తరగతి గదులు, గ్రంథాలయం గదిని పరిశీలించారు. అనంతరం బాక్సింగ్, జూడో, స్విమ్మింగ్ పూల్, సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, విద్యార్థుల హాస్టల్ గదులను పరిశీలించారు. విద్యార్థులు ఆయా క్రీడల్లో తీసుకుంటున్న శిక్షణ గురించి కోచ్‌లను అడిగి తెలుసుకున్నారు. ఎలా శిక్షణ పొందుతున్నారో నేరుగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయా క్రీడలకు సంబంధించి ఇంకేమైనా కావాలా అంటూ విద్యార్థులను అడిగారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. క్రీడల్లో రాణించిన వారు గొప్ప స్టార్‌లు ఎదుగుతారన్నారు. ప్రతి ఒక్కరూ ఒలింపిక్ స్థాయికి ఎదిగేలా లక్ష్యం పెట్టుకోవాలని సూచించారు. పారా ఒలింపిక్స్‌లో దీప్తి చూపిన ప్రతిభను ఆయన విద్యార్థులకు వివరించారు. హకీంపేట స్కూల్ తరహా అన్ని సౌకర్యాలు కల్పిస్తానని, వాటిని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో గొప్పగా రాణించాలన్నారు. సీఎంకప్ పోటీల్లో అద్భుతమైన ప్రదర్శన చూపాలన్నారు. విద్యార్థులు వ్యక్తిగత క్రీడాంశాలతో పాటు టీం గేమ్‌లలో సైతం రాణించేలా తీర్చిదిద్దాలని కోచ్‌లకు సూచించారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో వి. శ్రీనివాస్‌గౌడ్, కోచ్‌లు పవన్, సాయిరాం, శ్యామ్, చందు, సంపత్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

పూలే విగ్రహాన్ని ఆవిష్కరించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు



పూలే విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 3: ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ జడ్పీ ఉన్నత పాఠశాలలో గుర్తుతెలియని వ్యక్తులు సావిత్రీబాయి పూలే విగ్రహాన్ని ఇటీవల ధ్వంసం చేశారు. కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల సొంత నిధులతో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, ఆదివారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, నాయకులు సురేశ్‌రెడ్డి, వేమూరి సత్యనారాయణ, చిన్నారెడ్డి, తుకారం, దోమలకొండ చిన్నరాజన్న, నర్సయ్య, ప్రకాశ్, గణేశ్, రమేశ్, శేఖర్, అంబేద్కర్ యూత్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కవులకు ఆత్మీయ సత్కారం

కవులను సత్కరిస్తున్న జాతీయ సాహిత్య పరిషత్ సభ్యులు

మారుతీనగర్, నవంబర్ 3: పట్టణంలో జాతీయ సాహిత్య పరిషత్ మెట్‌పల్లి ఆధ్వర్యంలో బతుకమ్మ పాటలు, కవితలు, గేయాలు రాసిన కవులు, కవయిత్రిలను ఆదివారం స్థానిక సరస్వతీ శిశుమందిర్‌లో శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ మండల విద్యాధికారి మేకల చంద్రశేఖర్, జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు నంబి రాజేందర్‌శర్మ, వంగపల్లి రఘుపతిరావు, మర్రి భాస్కర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

ప్రసాద్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

వెల్గటూర్, నవంబర్ 3: మండల కేంద్రంలోని వ్యాపారవేత్త రేణికుంట ప్రసాద్ తల్లి చిలుకమ్మ ఇటీవల మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. ఆయన వెంట నాయకులు రామన్న, కృష్ణారెడ్డి, సత్యం, రాజమౌళి ఉన్నారు.

ఖాదీ వస్త్రాల కొనుగోలుపై ప్రత్యేక తగ్గింపు

హౌసింగ్‌బోర్డుకాలనీ, నవంబర్ 3: కరీంనగర్‌లోని కమాన్ నుంచి రూరల్ పోలీస్ స్టేషన్ రోడ్డులో గల మెట్‌పల్లి ఖాదీ భవన్‌లో ఈ నెల 16 వరకు వరకు ఖాదీ వస్త్రాలు 40శాతం ప్రత్యేక తగ్గింపు ధరకు లభిస్తాయని సంస్థ చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఖాదీ భవన్ మేనేజర్ వీ భిక్షపతి ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేసి, నేత కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న ఖాదీ గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహించాలని కోరారు.

ఆర్థిక సాయం

మేడిపల్లి, నవంబర్ 3: భీమారం మండల కేంద్రానికి చెందిన చిలివేరి జమున-శంకర్ దంపతులు అనారోగ్యంతో బాధపడుతున్నారు. వీరి కుటుంబ పరిస్థితి గురించి గల్ఫ్ ఉద్యమకారుడు గుగ్గిళ్ల రవి గౌడ్ దోసిలి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, టీపీపీసీ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేశ్‌రెడ్డికి వివరించారు. స్పందించిన ఆయన ఆదివారం శంకర్ ఇంటికి వెళ్లి రూ. 5 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తేలు నరేశ్, నాయకులు బక్కూరి నరేశ్, కిషన్, రామకృష్ణ, హైమద్, లక్ష్మీపతి గౌడ్, శేఖర్, గంగారాజం పాల్గొన్నారు.

రక్తదానం

మారుతీనగర్, నవంబర్ 3: పట్టణంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో ఆరేళ్ల చిన్నారికి శస్త్ర చికిత్స కోసం రక్తం అవసరమవగా, మల్లాపూర్ మండలం సిరిపూర్‌కు చెందిన మారిశెట్టి మహేశ్ రక్తదానం చేసి ఔదార్యాన్ని చాటుకున్నాడు. మహేశ్‌కు చిన్నారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

కోరుట్ల రూరల్, నవంబర్ 3: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం వెంట వెంటనే కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలని కోరారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువు పొడిగించాలి

కలెక్టరేట్, నవంబర్ 3 : కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల శాసనమండలి ఓటరు నమోదు గడువు పొడిగించాలని తెలంగాణ గ్రాడ్యుయేట్స్, అన్‌ఎంప్లాయీస్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఓంప్రసాద్ డిమాండ్ కోరారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఈమెయిల్ ద్వారా వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఓటరు నమోదు గడువు ఈనెల 6తో ముగియనున్నదని, ఇప్పటివరకు నియోజకవర్గ పరిధిలో ఓటర్ల నమోదు సంఖ్య కనీసం 2 లక్షలు కూడా దాటలేదని పేర్కొన్నారు. ఓటరు నమోదు కోసం ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన నాటి నుంచి నేటి వరకు వచ్చిన దరఖాస్తుల పరిశీలనలో తీవ్ర జాప్యం నెలకొందని, దీంతో వేలాది మందికి క్లియరెన్స్ మెస్సేజ్‌లు రాలేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆధార్‌కార్డుల్లో చిరునామా ఓటోట, ఉద్యోగాలు, వృత్తి, వ్యాపారాలతో ఇతర ప్రాంతాల్లో నివసిస్తుండగా వారు దరఖాస్తు చేసుకున్నా, ఆమోదించడం లేదని తెలిపారు. డిసెంబర్ 31 వరకు దరఖాస్తుల ప్రక్రియ కొనసాగించాలని ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

వాల్గొండను పర్యాటకంగా అభివృద్ధి చేయాలి

మల్లాపూర్, నవంబర్ 3: వాల్గొండ గ్రామ శివారులోని గోదావరి నదితో పాటు రామలింగేశ్వరస్వామి త్రికుటాలయాన్ని టూరిజం పాయింట్‌గా ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ మండల నాయకుడు క్యాతం నరేశ్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. టూరిజం పాయింట్ ఏర్పాటుకు ఈ ప్రదేశంలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న శ్రీను నాయక్

జగిత్యాల/జగిత్యాల రూరల్, నవంబర్ 3: జిల్లా కేంద్రంలోని వసతి గృహ కార్యాలయంలో ఆదివారం ధరూర్ క్యాంపులోని ఎస్సీ బాలుర వసతి గృహ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమాధికారి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతి గృహాలు, గురుకులాల్లోని విద్యార్థులకు కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. పెరిగిన చార్జీలకు అనుగుణంగా నూతన మెనూ ఏర్పాటు గురించి తల్లిదండ్రుల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నారు. అనం